# భాషాభాగములు- ఏకవాక్య ప్రశ్నలు

**[XVI] (ఆ విభాగం ) వాక్య నిర్మాణం – ఏక వాక్య ప్రశ్నలు :**

**1. నామవాచకానికి రెండు ఉదాహరణలు ఇవ్వండి.**

జ. రవి, హైదరాబాదు

**2. నీకు ఎన్ని మార్కులు వచ్చాయి ? – క్రీగీటు పదం ఏ భాషాభాగం ?**

జ. సర్వనామము

**3. 'అక్కడ' అన్నది ఏ భాషాభాగం ?**

జ. 'అక్కడ' అన్నది అవ్యయం.

**4. వీడు 'అబద్ధాల పుట్ట' వాక్యంలోని 'వీడు' అన్నది ఏ భాషాభాగం ?**

జ. 'వీడు' – అన్నది 'సర్వనామం' అనే భాషాభాగం.

**5. 'రాముడు రావణుని సంహరించాడు'. ఈ వాక్యంలో 'సంహరించాడు' అన్నది ఏ భాషాభాగం ?**

జ. 'సంహరించాడు' అన్నది 'క్రియ' అనే భాషాభాగం.

**6. కొన్ని సంస్కృత అవ్యయాలను ఉదహరించండి.**

జ. యథా, తథా, యత్ర, తత్ర మొదలైనవి సంస్కృతభాషలో అవ్యయాలు.

**7. 'సర్వనామం' అంటే ఏమిటి ?**

జ. నామవాచకానికి బదులుగా వాడబడేది సర్వనామం.

**8. 'నామవాచకం' అంటే ఏమిటి ?**

జ. నామం అంటే పేరు. పేర్లను తెలియజేసేది 'నామవాచకం'. నామవాచకానికి 'విశేష్యం' అనే పేరు కూడా ఉంది.

✲✲✲

www.sakshieducation.com